

పార్టీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్



మసీదు వద్ద కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

# బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- విశ్వకర్మల సమావేశానికి హాజరు



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను సన్మానిస్తున్న విశ్వకర్మలు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 24: విశ్వకర్మలు బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలో విశ్వకర్మలు నిర్వహించుకున్న సమావేశానికి వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కారు గుర్తుకు ఓటేసి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగిత్యాల నియోజకవర్గంలో విశ్వకర్మల సంఘ భవనాలకు నిర్మాణానికి రూ.79 లక్షల నిధులు మంజూరు చేశామని, జిల్లా కేంద్రంలో సంఘభవనానికి స్థలాన్ని కేటాయించామని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇన్ని నిధులు మంజూరు చేయలేదన్నారు. జగిత్యాల మున్సిపల్‌లో విద్యావంతులైన కో ఆప్షన్‌ను నియమించాలనే ఉద్దేశంతో రిటైర్డ్ ఉద్యోగి విశ్వకర్మవర్గానికి చెందిన శ్రీనివాస్‌ను నియమించామన్నారు. విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను మద్దతుగా నిలబడి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు.

### బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ సమక్షంలో నియోజకవర్గంలోని పలు మం డలాలు, పట్టణానికి చెందిన పలువురు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మోతె రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వారికి సంజయ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు అజారొద్దీన్, షరీఫ్, గౌస్ మియాతో పాటు 50 మంది, జగిత్యాల మండలం సంగంపెల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు మల్లే శం, ఉపాధ్యక్షుడు బైరి గంగయ్యతో పాటు 25 మంది, పొరండ్ల గ్రామానికి చెందిన 20 మంది యువకులు బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్శితులై పార్టీ లో చేరారు. కార్యక్రమంలో సారంగాపూర్ వైస్ ఎంపీపీ సురేందర్, జగిత్యాల ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, నాయకులు శేర్ల మహేశ్, బైరి మహేశ్, వసీం, ఆరె రవి, తోట మహేశ్, బాలు, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు ఎన్నికల ఖర్చుకు విరాళం

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు ఎన్నికల ఖర్చు నిమిత్తం పొరండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు దుంపల కరుణాకర్‌రెడ్డి రూ. 10 వేలను జగిత్యాల పట్టణంలోని మోతె రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యేకు అందజేశారు.

### 35 మంది యువకుల చేరిక

రాయికల్, నవంబర్ 24: కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 35 మంది యువకులు శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. రాయికల్ మండల అయోధ్య గ్రామానికి చెందిన 20 మంది యువకులు సర్పంచ్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో, కిష్టంపేట గ్రామానికి చెందిన 15 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. యు వతకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు సింగరావుపేట గ్రా మానికి చెందిన బద్దం జలపతి రెడ్డి తల్లి అనారోగ్యంతో మ రణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలున్నారు.

### మసీదుల వద్ద సంజయ్, రమణ ప్రచారం

బీఆర్ఎస్ పాలనలోనే ముస్లింలు అభివృద్ధి చెందారని, సంక్షేమ పథకాలు అందాయని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని కౌసర్ మసీద్, జామా మసీద్, నూర్ మసీద్, పట్టణంలోని పలు మసీదుల వద్ద సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ విడివిడిగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముస్లిం, మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందజేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు క్యాదాసు నవీన్, ముస్కు నారాయణరెడ్డి, బొడ్ల జగదీశ్, నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ఎన్నికల పరిశీలకుడు బసవరాజేంద్ర.



బసవరాజేంద్రకు పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 24: నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఎన్నికల పరిశీలకుడు బసవ రాజేంద్ర సూచించారు. కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్రను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాకేంద్రంలోని అతిథి గృహంలో శుక్రవారం కలిసి కలిసి పుష్ప గుచ్ఛం అందించి వృద్ధులు, దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, జిల్లాలో 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఎన్నికల కమిషన్ కల్పించిన హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవడాన్ని అభినందించారు. పోలింగ్ రోజున సైతం వృద్ధులు, దివ్యాంగులు నేరుగా ఓటింగ్ సౌకర్యం పొందవచ్చని, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు జిల్లా సీనియర్ సిటిజన్స్ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. హోమ్ ఓటింగ్‌పై అవగాహన కల్పించడంపై అసోసియేషన్ సంఘ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో లైజన్ అధికారి ఎండీ వకీల్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎండీ యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పీ అశోక్‌రావు, సయ్యద్ యూసఫ్, ఎండీ ఇక్బాల్, బొల్లం విజయ్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి గెలిపించండి.. జీవితాంతం సేవ చేస్తా

- బీఆర్ఎస్ అభ్యర్థి, డాక్టర్ సంజయ్‌కుమార్
- సంజయ్‌ను రెండోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్సీ ఎల్ రమణ
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొనితెచ్చుకున్నట్లే
- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- ధరూర్, జగిత్యాలలో కార్నర్ మీటింగ్‌లు



ప్రచారంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 24: రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి.. జీవితాంతం సేవ చేస్తానని జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్, పట్టణంలోని 23, 24, 39, 40, 46 వార్డులకు సంబంధించి బీట్ బజార్ చౌరస్తా వద్ద, 1, 2 వార్డులకు సంబంధించి ధర్మపురి రోడ్డు వైపు గల ఎస్‌వీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద సంజయ్‌కుమార్ శుక్రవారం సాయంత్రం కార్నర్ మీటింగ్ నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ, మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని, రోడ్లు, డ్రైనేజీలను అభివృద్ధి చేశామని, మాతా శిశు కేంద్రం, మెడికల్ కళాశాల ఏర్పాటు, బస్టాండ్లను ఆధునీకరించామని, రైతు బజార్ పునరుద్ధరణ, మార్కెట్ల ఆధునీకరణ, అత్యాధునిక హంగులతో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించామని వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చింతకుంట చెరువు మురికి కూపంగా మారిందని, వినాయక నవరాత్రులు, బతుకమ్మ పండుగల సమయంలో అక్కడక్కడ మొరం పోసి మమ అనిపించేవారని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం చింతకుంట చెరువు రూపురేఖలు మార్చి మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ను అందుబాటులోకి తెచ్చిందని వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేశానని, రెండో సారి ఆశీర్వదిస్తే జీవితాంతం సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ, నిత్యం ప్రజల్లో ఉంటూ జగిత్యాల అభివృద్ధికి పాటుపడుతున్న సంజయ్‌కుమార్‌ను రెండో సారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీలు ఝూటా పార్టీలని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కోరి కష్టాలు తెచ్చుకున్నట్లే అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**Format C-1**

**Declaration about Criminal Cases :**

*(as per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme cour of in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and addres of Candidate : **M. SANJAYKUMAR S/o. HANMANTHARAO**
Aged 61 Years, R/o. 1-113, ANTHARGAM (V), JAGTIAL MANDAL, JAGTIAL DISTRICT OF TELANGANA STATE

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI PARTY (BRS)**

Name of the Election : Legislative Assembly Elections (MLA)

Name of the Constituency : **JAGTIAL (21)**

I, **M. SANJAYKUMAR** a candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecedents :

| Sl. No. | Pending Criminal Cases | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|
| | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 01 | NIL | NIL | NIL | NIL |

Sd/- M. SANJAYKUMAR, 21-JAGTIAL ASSEMBLY CONSTITUENCY CANDIDATE